# RAF SECTOR
## NEWS CLIP
## 29/03/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Inext (Prayagraj,UP)**



# क्षय रोग जागरूकता अभियान

PRAYAGRAJ: 101 बटालियन रैपिड एक्शन फोर्स की ओर से शांतिपुरम् कैंपस परिसर में क्षय रोग जागरूकता शिविर का आयोजन किया गया. इसमें कर्मचारियों एवं उनके परिवार के लोगों ने प्रतिभाग किया. आरएएफ वाहिनी के कमांडेंट आरके निगम ने क्षय रोग जागरूकता शिविर का शुभारम्भ किया. शिविर के दौरान क्षय रोग विशेषज्ञ डॉ. आरके पाण्डेय ने विस्तार पूर्वक क्षय रोग के बारे में जानकारी दी.

**Inext (Prayagraj,UP)**

**जागरूकता कैंप आयोजित :** 101 बटालियन आरपीएफ के शांतिपुरम् स्थित कैंप में गुरूवार को क्षय रोग जागरूकता कैंप आयोजित किया गया। कमांडेंट आरके निगम ने शिविर का उद्घाटन किया।

**Ananta Joyhi (Nagari Chittore,AP)**

# నారాయణవనంలో పారా మిలిటరీ బలగాలతో పోలీసు కవాతు



నారాయణవనం, మార్చి 26 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలోని నారాయణవనం మండలంలోని సమస్యాత్మకమైన గ్రామాల్లో మంగళవారం సాయంత్రం పుత్తూరు డిఎస్పీ సౌమ్యలత ఆధ్వర్యంలో పారా మిలిటరీ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నారాయణవనం మేజర్ పంచాయతీ, తిరువట్యం పంచాయతీ, కీళగరం పంచాయతీల్లో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు డిఎస్పీ సౌమ్యలత మాట్లాడుతూ ఏప్రిల్ 11వతేది జరగనున్న సార్వత్రిక జరగనున్న నేపథ్యంలో ఓటర్లు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చున్నారు. ఎవరి ప్రలోభాలకు లొంగవద్దన్నారు. ఒకవేళ పోలింగ్ జరిగే రోజు ఎక్కడైన గొడవులు జరిగే విధంగా తెలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వేయించుకోవడానికి పోలీసుశాఖ సిద్ధంగా వుందన్నారు. ఇప్పటికే కేంద్రం నుంచి పుత్తూరు రూరల్ మండలానికి సంబందించి సుమారు 90మంది పారా మిలిటరీ బలగాలను సమకూర్చడం జరిగింది. మూడు గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించడాన్ని ప్రజలు ఆశక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాజేష్ డోగ్రా, ఎస్‌బి దామోధరంనాయుడు, పుత్తూరు రూరల్, నగరి రూరల్ సిఐలు ధైవప్రసాద్, వేంకటేశ్వర్లు, నారాయణవనం, పిచ్చాటూరు, కెవిబి.పురం ఎస్‌ఐలు కె.దస్తగిరి, రామాంజనేయులు, గోపి, ఎఎస్‌ఐలు శ్రీనివాసులు, రాజశేఖర్, మూడు మండలాలకు చెందిన సిబ్బంది అందరు పాల్గొన్నారు.

Scanned with

Andhra Jyoti (Kadapa,AP)

# సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల కవాతు



చిలేకాంపల్లెలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, బలగాలు

చక్రాయపేట, మార్చి 28 : మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలలో లక్కిరెడ్డిపల్లి సీఐ ప్రసాదరెడ్డి, చక్రాయపేట ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ఓటర్లు నిర్భయంగా ఓట్లు వేసేలా ధైర్యం కల్పిస్తూ కవాతు నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలైన చిలేకాంపల్లె, గద్దంవారిపల్లె, మూలపల్లె, చిటిపల్లె, మహాదేవపల్లె, కొండప్పగారిపల్లె గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుద్దేశించి మీ ఓట్లు నిర్భయంగా వేయాలని, ఎలాంటి గొడవలకు తావు ఇవ్వవద్దని, ఇది వరకే గ్రామాలలో 103 మంది రౌడీషీటర్లను, 94 మంది అల్లర్లకు పాల్పడే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు, జరగబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు వేసుకోవాలని, ప్రలోభాలకు లోనుకాకుండా ఈర్ష్యాద్వేషాలు పక్కనపెట్టి ఫ్యాక్షన్ విడనాడి ప్రశాంత జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వందమంది పోలీసు బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## Andhra Prabha (Kadapa,AP)

నిలిచినట్లు ఆయన తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - డీఎస్పీ కోలాక్రిష్ణన్



కవాతు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

**జమ్మలమడుగు, మార్చి 28 ( ప్రభ న్యూస్ ):** ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ కోలాక్రిష్ణన్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం డీఎస్పీ ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ బలగాలతో జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డు, తాడిపత్రి రోడ్డు, నీళ్ల ట్యాంకు వీధి, ప్రొద్దుటూరు రోడ్డులలో పోలీసుల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కోలాక్రిష్ణన్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో నాయకుల మాటలు నమ్మి ఆగ్రహావేశాలకు గురి కావద్దన్నారు. గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్నపాటి గొడవ చేసుకున్నా కఠినంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవ చేస్తుండాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సిఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

## Photos of Deployment/ Fam-Ex Of RAF






सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।